కథ

# ఆత్మసంతృప్తి

**నాకు అసంతృప్తిగా ఉంది. ఇది నాకు కొత్తేం కాదు. ఆ మాట కొస్తే జీవితంలో నేను సంతోషంగా ఉన్న దినాల్ని వేళ్లమీద లెక్క పెట్టొచ్చు.**

**నా అసంతృప్తికి కారణం కూడా పెద్దదేం కాదు. చాలా చిన్నదే. కేవలం మారే ఆలోచనలే. మనిషికి తృప్తి ఉన్నప్పటికీ, లేకపోయినప్పటికీ మధ్య తేడాలో పడి నేను కొట్టుమిట్టాడుతున్నాను.**

ఒకప్పుడు నాకు కమ్యూనిస్టు భావాలుండేవి. ప్రజలందరూ సమానమేనని, యజమాని - కార్మికుడు అనే భేదం ఉండకూడదని, సంపాదించే ప్రతి పైసా ప్రజాసేవకే ఖర్చు పెట్టాలని, అధికారం కంటే అందరికీ న్యాయమే గొప్పదని, దేవుడు మనుషుల్ని సృష్టించలేదనీ, మనుషులే రకరకాల ఎగోయిస్టిక్ భావాల్తో ఆయన్ని సృష్టించుకున్నారనీ, శాంతిమార్గంలో పోరాటం కుదరనపుడు హింస తప్పులేదనీ.. ఇలాంటివే ఇంకా ఓ వంద వరకూ ఆదర్శ భావాలుండేవి.

అప్పట్లో నాకేమీ తెలిసింది కాదు. ప్రపంచమంతా నా అంత అమాయకత్వంగా, నిష్కల్మషంగా ఉందేమోననుకునేవాడిని. అది తప్పని డిగ్రీ తర్వాత తెలిసింది. ఒకరోజు యూనివర్సిటీలో ప్రొవిజనల్ సర్టిఫికెటు కోసం వెళ్లాను.

అక్కడున్న కన్సర్న్డ్ క్లర్క్ కాళ్లు టేబుల్ కింద బార్లాచాపి పేపరు చదువుకుంటున్నాడు. టైం సాయంత్రం నాలుగ్గంటలు కావస్తోంది. ఆ టైంలో ఆ రోజుటి పేపరు చదవడమేమిటో...

అతడి దగ్గరగా వెళ్లి నెమ్మదిగా ''నా పేరు చక్రపాణి సర్'' అన్నాను.

''నా పేరు సుబ్బారావు... అయితే ఏమిటంట?'' కళ్లద్దాలు సరిచేసుకుని వ్యంగ్యంగా అన్నాడు.

''ప్రొవిజనల్ సర్టిఫికేటు...'' నా మాట పూర్తి కాలేదు. ''ప్రొవిజనల్లేదు. ఇంకా రాలేదు. ఎల్లుండి రా పో'' అన్నాడు కసురుకుంటున్నట్లు.

''మాది ఈ ఊరు కాద్సార్. ఎల్లుండంటే... మళ్లీ అంత దూరం నుంచి రావాలంటే...'' నసుగుతూ అన్నాను.

''నీకంత కష్టమైతే రావొద్దు. రమ్మని నేనన్లేదే. ఇంతకీ ఏ ఊరు మనది?'' అన్నాడు. 'మనది' అనే పదంలో అంత వ్యంగ్యమూ, తేలికతనమూ, ఎగతాళీ ఉంటాయని సుబ్బారావు ఆ మాట అనే వరకూ నాకు తెలీదు.

అతడి సంబోధనకి నాకు కోపం వచ్చింది. అయినా కంట్రోలు చేసుకుంటూ ఏ ఊరో చెప్పాను.

ఇంతలో- అక్కడికి పక్క టేబుల్ వ్యక్తులు ఇద్దరొచ్చారు.

వాళ్లు ముగ్గురూ కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు.

నేనలాగే నిలబడి ఉన్నాను. అసలు వాళ్లెదురుగా ఉన్నది ఒక మనిషని కూడా వాళ్లు ఆలోచించటం లేదు.

దాదాపు పదిహేను నిమిషాలు!!

నేనలాగే నిలబడి ఉన్నాను.

కాసేపటి తర్వాత 'టీ'కని ముగ్గురూ బయల్దేరారు.

నాకు చాలా కోపంగా ఉంది. బాధగా కూడా ఉంది. ఏమీ చేయలేని నిస్సహాయతతో వెనుదిరిగాను. తిరగబోతూ సుబ్బారావు వైపు చూశాను.

నన్ను రమ్మన్నట్టు తలాడించాడు. నేను వెళ్లాను.

అతడితో వచ్చిన ఇద్దరూ కాంటిన్ వైపు వెళుతున్నారు. నేనూ సుబ్బారావు వాళ్ల వెనకే నడుస్తున్నాం.

''ఏం...ప్రొవిజనక్కర్లేదా?'' అన్నాడు. ''మీరే కద్సార్...ఎల్లుండి రమ్మంది'' తప్పు నా మీద నెట్టటానికి ప్రయత్నిస్తుంటే డిఫెన్సివ్‌గా అన్నాను.

''నేనంటానయ్యా... ఎల్లుండి రా అంటా లేకపోతే పది రోజులు తర్వాత రా అంటా. అన్నానే అనుకో. నువ్వెళ్లిపోవటమేనా? మళ్లీ రెండ్రోజుల తర్వాత నువ్వు 'అంత' దూరం నుంచీ రాగలవా?'' అన్నాడు 'అంత' అనే పదాన్ని ఒకలాగ ఉచ్చరిస్తూ. ఇంతకు ముందు అడిగితే అలా మాట్లాడాడు. ఇపుడేమో ఇలా మాట్లాడుతున్నాడు. అతడి మనసులోని భావమేమిటో నాకు స్పష్టంగా అర్థం కాలేదు.

నేనేం మాట్లాడలేదు.

జేబులోంచి కర్చీఫ్ తీసి కళ్లద్దాలు తుడుచుకుంటూ ''ప్రొవిజనల్ కావాలన్నావ్. మరేం అడగనే అడగవ్. అర్జెంటయితే చెప్పు. అరగంటలో రెడీ చేస్తా. అదీగాక పాపం అంత దూరం నుంచి మళ్లీ అందు కోసం రావాలంటే ఇబ్బందే గదా?'' అన్నాడు సానుభూతిగా.

''అవును సర్. రానూ పోనూ నాలుగు బస్సులు మారాలి'' అన్నాను.

''అందుకనే ఓ పనిచెబుతా చెయ్'' అన్నాడు కర్చీఫ్ జేబులో పెట్టుకుని కళ్లకు అద్దాలు పెట్టుకుని సుబ్బారావు.

'ఏంటి సర్ అది' అని ఆశ్చర్యంగా నేనడగలేదు.

అతడే చెప్పాడు. ''ఓ వందివ్వు. గంటలో ఇస్తా. కాదూ కూడదూ అన్నావనుకో ఎల్లుండి రావాల్సిందే. ఒకవేళ అప్పటికయినా రెడీ అవుతుందో కాదో''

ఛాయిస్ నీదే. ఏదోకటి... ఏదోకటి ఏమిటి తప్పకుండా వంద రూపాయలు ఇవ్వాల్సిందేనని చెప్పకనే చెబుతున్నాడు.

''వందా?'' అన్నాను నోరెళ్లబెట్టి ఆశ్చర్యంగా.

''వందా? కాదు. వందే. నేను కాబట్టి అంత తక్కువ. ఇవ్వడం కుదరకపోతే ఓ పది రోజుల తర్వాత రా'' నువ్వే ఆలోచించుకో అన్నట్టుగా నన్నక్కడే వదిలేసి గబగబా అడుగులు వేసి వాళ్లతో కలసి కాంటిన్‌లోకి వెళ్లాడు.

పావుగంట తర్వాత తీరిగ్గా కులాసాగా నవ్వుకుంటూ వస్తున్నారు వాళ్లు ముగ్గురూ!

నేను సుబ్బారావు పక్కగా వెళ్లి ఓ వంద కాయితం తీసి అతడికిచ్చాను.

సుబ్బారావు మొహం విప్పారింది.

ఆనందంతో కాదు. 'నీలాంటి వాళ్లను ఎంత మందిని చూళ్లేదూ...' అన్న విజయగర్వంతో.

నాకు బాధగా అన్పించింది.

మనుషుల్లో నీతి నియమాలు, నైతిక విలువలు బాగా తగ్గిపోయాయి. ప్రతి ఒక్కడికీ ఆశెక్కువైంది. సుబ్బారావు చేసే పనికి గవర్నమెంటు జీతం ఇస్తుంది. కానీ డ్యూటీ సరిగ్గా చెయ్యడు. చేయాలంటే ఇలా పైపైన ఎంతోకొంత ముట్టజెప్పాల్సిందే. గవర్నమెంటు మీదా, అవినీతిని అరికట్టలేని అధికారుల మీదా, చిన్న చిన్న వాళ్లని దోచుకునే పెద్దవాళ్ల మీదా... ముఖ్యంగా సుబ్బారావు మీదా (నా దగ్గర తీసుకుంది అతడే కాబట్టి) విపరీతమైన కోపం వచ్చింది. కనీసం

తాము తప్పు చేస్తున్నామన్న 'గిల్టీ ఫీలింగ్' కూడా వాళ్ల ముఖంలో కనిపించదే.


'సమస్యకు పరిష్కారం ఏమిటి?' అని రెండ్రోజులు ఆలోచించాను.

మూడో రోజు -

'రిచ్ డాడ్ పూర్‌డాడ్'లో రచయిత చెప్పిన ఒక వాక్యం గుర్తొచ్చింది.

ప్రపంచంలో అన్నింటి కన్నా ఉత్తమమైన పని మనం మారడం. అవతల వాళ్లు మారాలని అనుకోకపోవడం.

ఆ విధంగా ఒక విశ్వజనీయమైన సమస్యకు పరిష్కారం నాకు తెలిసింది.



అప్పుడాలోచిస్తే నాకు సుబ్బారావు మీద కోపం రాలేదు. డబ్బు ముఖ్యం. దాన్ని ఎలా సంపాయిస్తున్నాం అన్నది కాదు ప్రశ్న. ఎంతున్నది అనేదే ముఖ్యం. ప్రపంచాన్ని మనం ఎలాగూ మార్చలేం. 'ఇదింతే' అని నిస్పృహతో జీవితం వెళ్లదీసే బదులు 'మనం ప్రయత్నిద్దాం' అనుకోవడం ఆశావాదం అవుతుంది.

ఆ విధంగా నేను కమ్యూనిస్టు భావాలలోంచి బయటపడి కేపిటలిస్టుగా మారాను. ఆ క్షణం నుంచీ నా ఆలోచనలే మారిపోయాయి.

అప్పట్నుంచీ అయిదు సంవత్సరాల్లో కేవలం ఐదే ఐదు సంవత్సరాల్లో నేనొక కారు కొన్నాను. సిటీ నడిబొడ్లో రెండు ఫ్లాట్లు కొన్నాను. నా భార్యా పిల్లల మీద పది లక్షల పాలసీ చేయించాను.

ఆ రోజుల్లోనే-

ఓ రోజు సాయంకాలం నా పాత స్నేహితుడు ఒకడు అనుకోకుండా కలిశాడు.

★ ★ ★

''అంటే... నిజాయితీగా ఉండటం వల్ల ప్రమోషన్ మిస్సయిందంటావ్?'' అన్నాన్నేను కాఫీ సిప్ చేసి.

వాడు మాట్లాడలేదు.

మేమిద్దరమూ సిటీలో పేరు ప్రఖ్యాతులున్న ఓ ఫైవ్‌స్టార్ హోటల్లో ఉన్నాం. ఇక్కడకు రానని వాడు మొరాయించాడు కానీ నేనే తీసుకొచ్చాను (ఎందుకో తర్వాత చెబుతా).

జేబులోంచి సిగరెట్ తీసి వెలిగించి ఒక్కదమ్ము లాగి వదిలి వాడివైపు చూశాను. ఆ పరిసరాలు, వాతావరణం ఎప్పుడూ ఎక్కడా చూడలేదేమో... వింతగా తలతిప్పి కలియజూస్తున్నాడు. అవును మరి. కాలేస్తే జారిపోతామేమో నన్నట్టుగా పాలరాయి, గది నిండా అదో రకమైన పరిమళం, సెంట్రలైజ్డ్ ఏ.సీ. డిమ్ లైట్లు, రకరకాల పానీయాలు, మత్తుగా జోగుతున్న మనుషులు, శరీరంలో ముప్పాతిక భాగం బహిర్గతమవుతున్న అమ్మాయిల అందాలు, దూరంగా లైట్ ఆర్కెస్ట్రా, ప్రతి చిన్న విషయానికీ వంగి వినమ్రత చూపించే బేరర్‌లూ... డబ్బు, అదిచ్చే సుఖం ఏంటో అక్కడ స్పష్టంగా తెలుస్తోంది.

వాడు నా కాలేజ్ ఫ్రెండ్. నిజానికి నా కంటే ఒక సంవత్సరం సీనియర్. అయితే కమ్యూనిస్టు భావాల స్టూడెంట్ ఫెడరేషన్‌కు వాడు ప్రెసిడెంటు. అందువల్ల అందరికీ బాగా పరిచయం. ముఖ్యంగా మా ఇద్దరిదీ అప్పట్లో విడదీయరాని బంధం.

సిగరెట్ పీకను యాష్‌ట్రేలో పడేసి నేనన్నాను.

''అప్పటికీ ఇప్పటికీ నువ్వేం మారలేదురా. అప్పట్లో ప్రపంచం గురించి మనకేమీ తెలియదు కాబట్టి ఆదర్శభావాలుండేవి. కానీ జీవితంలో మార్పనేది అవసరం. ఖచ్చితంగా మారితీరాలి. నీ సంగతే తీసుకో. ఈ పదిహేనేళ్లు కష్టపడి నువు సంపాయించింది ఏంటి? ఆర్టీసీలో ఓ మారు

వ ంగాల

నున్న డిపోకు మేనేజర్. ఆస్తులూ అంతస్తులూ ఏమీ లేవ్. కేవలం నెల జీతమే.''

వాడు వింటున్నాడు. కాలేజీ రోజుల్లో వాడు లీడరు. జీవితంలో నేను. ''అవునూ... మీ ఇంట్లో ఎవరికయినా ఓ పెద్ద జబ్బు చేసిందే అనుకో. అహ ఊరికే అనుకో. ఎలా బాగుచేయిస్తావ్? ఇప్పటి హాస్పిటల్ల సంగతి నీకు తెలుసు గదా. లక్షల్లో అడుగు పెడితే అప్పుల్లో బయటికి వస్తాం. ప్రపంచం ఇంత వేగంగా మారిపోతుంటే సిద్ధాంతాలూ విలువలూ అంటూ ఇంకా వాటి వెంట పడటం దేనికని? అవి ఎవర్ని ఉద్ధరించాయని?''

వాడికి నా మీద కోపం వచ్చినట్టుంది. చాలాసేపటి తర్వాత అన్నాడు.

''నువు పూర్తిగా మారిపోయావ్‌రా. ఒకప్పుడు అందరికంటే నీకే ఎక్కువ ఆదర్శాలుండేవి. ఇపుడే మాట మాట్లాడినా నీ ఆలోచన, మాట

**సడ్డా సుబ్బారెడ్డి**

డబ్బు చుట్టూనే తిరుగుతున్నాయ్.''

''అవును, నేను మారా. పూర్తిగా మారి పోయా. ప్రపంచాన్ని మనం ఎలానూ మార్చలే మని తెలిసి దాని కోసం పోరాడటం మూర్ఖత్వమ నిపించుకుంటుంది.

## శిల్పా కితాబులు

ఆడవారికి ఆడవాళ్ళే శత్రువులు అన్న నానుడి అంతా విన్నదే. సినిమా ఇండస్ట్రీలో టాలెంట్ ఎలా ఉన్నా తమ అందచందాలతో నెగ్గుకువచ్చే తారలు చాలామంది ఉన్నారు. ఇక్కడ ఒకరి గురించి మరొకరు చాడీలు చెప్పుకుంటుంటారు. చాలాకొద్దిమంది మాత్రమే కితాబులిచ్చుకుంటారు. పొడుగు కాళ్ల సుందరి శిల్పాశెట్టి ఇప్పుడు లారాదత్తాకి కితాబులిస్తోంది. 'ముంబై సే ఆయా మేరా దోస్త్ సినిమా చూశాను. లారా పెర్ఫార్మెన్స్ చాలా బాగుంది. సాంగ్స్ బాగున్నాయి. ఆమె చాలా టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్. తోటి హీరోయిన్‌గా ఆమెని అభినందించడం నా విధిగా. టాలెంట్‌ని మెచ్చుకోవడం తప్పుకాదు' అంటోంది.

నీకు తెలుసా? ప్రతి మనిషీ అవతలి వాడు మారాలి అనుకుంటాడు. అలా మారనన్ని రోజులూ తిట్టుకుంటాడు. ఒకవేళ అలా మారితే పూర్తిగా మారిపోయాడనీ, పాడయిపోయాడనీ తిట్టుకుంటారు. జనాల గురించి వదిలేసెయ్. వాళ్ల గురించి ఆలోచిస్తే మనం సుఖంగా బ్రతకలేం. ఒకప్పుడయితే సిద్ధాంతాలుండేవి. ఇప్పుడేమీ లేవు. కేవలం అవకాశాలే ఉన్నాయ్ అందినంత అందిపుచ్చుకోవడమే ఇప్పుడు జీవితమంటే.

నువ్వేమీ అనుకోనంటే ఓ విషయం అడగనా?''

నాకు చాలా ఆవేశంగా ఉంది. అది హోటలనీ, జనాలుంటారనీ నేనాలోచించడం లేదు. ఒకప్పటి నా ఇమెచ్యూర్ భావాలకీ ఇప్పటికీ ఎంత భేదం ఉందో అది ఎంత కన్‌స్ట్రక్టివ్‌గా ఉందో కనీసం ఒక్కడికయినా చెప్పుకోవాలనిపిస్తుంది. 'ప్రస్తుతం నేను జీవిస్తున్న విధానంలో తప్పు లేదు' అని నా వైపు వాదనను బలంగా వినిపించుకోవాలనిపిస్తుంది. అసలు మేమేం మాట్లాడుతున్నామో టాపిక్ ఎటు వెళుతుందో కూడా నేనాలోచించడం లేదు.

''అసలు ఇలాంటి హోటల్‌కి నీ నలభై ఐదేళ్ల జీవితంలో కనీసం ఒక్కసారయినా వచ్చావా? పోనీ రాకపోతే మానె... ఒకసారయినా వెళ్లి చూద్దాం అనిపించిందా? నిజాయితీగా చెప్పు'' అన్నాను.

వాడేమీ సమాధానం చెప్పలేదు. చెప్పలేడని కూడా నాకు తెలుసు. తిరిగి నేనే కొనసాగించాను. ''ఆశను చంపుకుని బ్రతకడం వేరు. దాని కోసం ప్రయత్నించడం వేరు. మన బతుకులింతేలే అనుకున్నంత కాలం మానసిక వికాసం



ఉండదు. మనం...మన పక్కన మనుషులు.. ఫూల్స్ పారడైజ్...అంతే''.

బేరర్ బిల్లు తెచ్చిచ్చాడు. మూడు వంద నోట్లు తీసిచ్చాను. అతడెళ్లిపోయాడు.

నా ఫ్రెండు ఆశ్చర్యంగా చూస్తూ ''రెండు కాఫీలు మూడు వందల రూపాయలా?'' అన్నాడు. నేను నవ్వుతూ ''లేదులే... ఇంకో ఇరవై రూపాయలు మనకే రావాల్సి ఉంది'' అన్నాను.

నేను గమనించిన విషయం ఏంటంటే నేను మాట్లాడే ప్రతి మాటలోనూ వాణ్ణి 'రా' అని సంబోధిస్తున్నాను. కానీ వాడు మాత్రం అలా అనటం లేదు. డబ్బు, అదిచ్చిన దర్పం చూసి మనసులో నాకు గౌరవమైనా ఇస్తూ ఉండాలి లేదా భయంతో నయినా అయి ఉండాలి.

లేస్తూ నేనన్నాను.

''అసలు ఈ హోటల్‌కి నిన్నెందుకు తీసుకొచ్చానో తెలుసా? మనకు తెలియని అద్భుత ప్రపంచం ఒకటుందని నువు తెలుసుకుంటావని. ఈ వయసులో తెలుసుకునీ పెద్దగా ప్రయోజనం ఉండకపోవచ్చు. కానీ అన్నింటికీ కావల్సింది ఆలోచనే. అదంటూ ఉంటే ఒకసారి కాకపోతే ఇంకోసారయినా ప్రయత్నించి గెలవొచ్చు.''

నేను గమనించిన ఇంకో విషయం ఏంటంటే-

నేనేం చెప్పినా వాడు వింటున్నాడు. అంతే! వాడేమీ మాట్లాడ్డం లేదు. బహుశా నేను చెప్పేదాంట్లో 'పాయింట్' ఉందనో లేక 'వీడితో మనకి వాదనలెందుకులే' అనో...

కారు డోరు తీస్తూ ''నీకు డ్రైవింగ్ వచ్చా'' అన్నాను.

వాడు రాదన్నట్టుగా తల అడ్డంగా ఊపాడు.

డ్రైవింగ్ సీట్లో నేనే కూర్చుంటూ అన్నాను.

''ఒకప్పుడైతే ప్రేమ, అభిమానం, ఆప్యాయతల్లాంటివి మనుషుల్ని కట్టిపడేసేవి. ఇప్పుడు డబ్బు. అదే ఇపుడు మనుషుల మధ్య బంధాన్ని ఏర్పరుస్తుంది. ఎంతవరకూ కొనసాగించాలో కూడా అదే నిర్ణయిస్తుంది. అది భార్యాభర్తలు కావచ్చు, తల్లీ పిల్లలు కావొచ్చు. చివరికి డబ్బుకీ డబ్బుకీ మధ్య కూడా కావచ్చు. ఈ పరిస్థితుల్లో మనిషి మారాలి.

మారకపోతే ఏం జరుగుతుందో చరిత్ర తిరగేస్తే నీకే తెలుస్తుంది. నా మాట విను. నువ్వు మారిపోరా...''

వాడు మారాడో లేదో నాకైతే తెలీదు. కానీ నా గురించి పూర్తిగా తెలిసిన వాడికి కనీసం ఒక్కడి ముందయినా నా అభిప్రాయాల్ని ఖచ్చితంగా చెప్పగలిగినందుకు ఆ రోజు నాకు చాలా సంతృప్తిగా అనిపించింది.

★ ★ ★

టైం అర్ధరాత్రి దాటి రెండు గంటలు కావస్తుంది.

నేను కారులో ఇంటికెళ్తున్నాను. ప్రభుత్వం 'నేషనల్ హైవే' నిర్మించటానికి టెండర్లు పిలిచింది. ఆ కాంట్రాక్టు నాకు దక్కింది. లెక్కలన్నీ వేసుకుని చూస్తే ఆఫీసర్ల లంచాలూ, ఖర్చులూ పోను ఎంత లేదన్నా మూడు కోట్లు మిగులు కనిపిస్తుంది. అంత డబ్బు మిగలబోతున్నా నా మనసెందుకో ఆనందంగా ఫీలవ్వడం లేదు.

ఒకప్పుడు పది రూపాయల లాభం వస్తుందంటేనే ఎగిరి గంతేసే వాణ్ని. ఇపుడు ఏమిటి ఇలా?

డబ్బు మనిషికి సెక్యూర్డ్ ఫీలింగ్ ఇస్తుంది. నిజమే. కానీ ఎంత డబ్బుంటే సెక్యూర్డ్ ఫీలింగ్ వస్తుందో ఎవరూ చెప్పలేదు. అదీగాక ఈమధ్య నా మనసెందుకనో బాగా ఉండటం లేదు. నిదానంగా నిర్లిప్తంగా మారుతున్నట్టనిపిస్తుంది. అన్నీ ఉన్నట్టేననిపిస్తుంది. కానీ అంతలోనే ఏమీ లేనట్టు శూన్యత ఆవరిస్తుంది. ఏదో వ్యధ... బయటకి చెప్పుకోలేనిది.

ఆలోచనలతో తలనొప్పి మొదలవుతున్నట్టనిపించింది. కారు గ్లాసులు కిందకు దించాను.

చల్లటి గాలి ఒక్కసారిగా మొహాన్ని తాకింది. శరీరం పులకరించినట్లయింది. వెంటనే- రోడ్డు పక్కగా కారాపి కిందకు దిగాను. ఆ చలిరాత్రిలో... ఆ నిశ్శబ్దంలో... దూరంగా ఎక్కడో కుక్క అరుస్తున్న చప్పుడు... ఉండుండీ వీచే పిల్లగాలి... లోకమంతా దోమ తెర కట్టినట్టు వెన్నెల...

అప్పటి వరకూ ఉన్న నిర్లిప్తతను ఎవరో చేత్తో తీసివేసినట్టయింది.

నాకై నేను ఏర్పర్చుకున్న ప్రపంచంలోంచి బయటకొచ్చి ప్రకృతిని చూసి ఆనందించి ఎన్ని రోజులయిందో?

రోజులేమిటీ... సంవత్సరాలై ఉంటుంది.

ఆ వాతావరణాన్ని ఆస్వాదిస్తూ కళ్లు మూసుకున్నాను. నాలో ఉన్న పాత నేను పోయి కొత్త నేనుగా తయారవుతున్నట్టు శరీరమంతా ఉత్సాహంగా మారుతుంది.

అలా ఎంతసేపు ఉన్నామో నాకే తెలీదు. ఏదో అలికిడికి కళ్లు తెరిచాను.

రోడ్డుకి అవతలి పక్క ఫుట్‌పాత్ మీద ఓ చిన్న కుర్రాడు... వయసు ఏడు ఎనిమిది ఉండొచ్చు... కొంచెం అటు ఇటుగా నా మనవడి వయసు... ఆ చలికి తట్టుకోలేక వణుకుతూ పొరలు పొరలుగా దగ్గుతూ...

నాకు అతన్ని చూసి జాలి కలుగలేదు.

బాధేసింది.

ఎందుకో తెలీదు. నా ప్రత్యర్థి కాంట్రాక్టర్‌కి కారు ఏక్సిడెంట్ అయి కాలు విరిగిన రోజు నేను నవ్వుకున్నాను. మరి ఇప్పుడేమిటి ఈ బాధ...?

నా మనసు పొరల్లో ఏదో కదులుతుంది. కానీ అదేవిటో స్పష్టంగా తెలీడం లేదు. నిదానంగా అతడి దగ్గరకెళ్లాను. తైల సంస్కారంలేని జుట్టు, మాసిపోయి చినిగిన బట్టలు... ఏ తల్లి కన్న బిడ్డడో...

పది నిమిషాల తర్వాత అతడు మా ఇంట్లో నేను తినే డైనింగ్ టేబుల్ మీదే భోంచేశాడు.

అతడి కళ్లల్లో తృప్తి, జీవితం మీద భరోసా, ధైర్యం, చూపుల్లో ఎక్కడాలేని ఆత్మవిశ్వాసం నాకు గోచరమవుతున్నాయి.

నాకు ఓ విషయం స్పష్టంగా అర్థమయింది.

తృప్తి అనేది రిలెటివ్ టర్మ్. కొంత మందికి అది పేకాడటంలో దొరుకుతుంది. ఇంకా కొంతమందికి అది కబుర్లలోనూ, మరికొంతమందికి ఇతరుల గురించిన చర్చల్లోనూ లభిస్తుంది. నాకు మాత్రం, అవతలి వ్యక్తి కళ్లల్లో తృప్తి తృప్తినిస్తుంది. ఆ రాత్రి ఆ పిల్లాడు నా పక్కనే పడుకున్నాడు. అతడు నిద్రపోయాడు గానీ నాకయితే నిద్ర పట్ట లేదు. నా జీవితంలో జరిగిన సంఘటనలు వరసగా గుర్తొస్తున్నాయి. నా బాల్యం, నా యవ్వనం, నన్ను ప్రభావితం చేసిన వ్యక్తులు, సంఘటనలు, మారుతున్న నా ఆలోచనలు...

ఎపుడో తెల్లవారుజామున నిద్రపట్టింది.

తర్వాత రోజు మా ఆడిటర్ దగ్గరకెళ్లి నా నిర్ణయం చెప్పాను.

ఆయనా దానికి సంతోషించారు.

సరిగ్గా పదిహేను రోజుల తర్వాత-

ముప్ఫై కోట్ల రూపాయల కార్పస్ నిధితో ఒక ట్రస్ట్ వీధుల్లో తిరిగే అనాథ బాలల కోసం ప్రారంభమయింది- నూరు శాతం సేవాదృక్పథంతో!

నాకు ఆడమ్‌స్మిత్ రాసిన- 'ది థియరీ ఆఫ్ మోరల్ సెంటిమెంట్స్' గుర్తొచ్చింది.

మనిషికి - తృప్తి ఉన్నప్పటికీ లేనప్పటికీ తేడా ఏమిటో నాకిపుడు స్పష్టంగా తెలిసింది.

★ ★ ★


ఆ సంఘటనను తలుచుకున్నప్పుడల్లా నాకు ఆశ్చర్యం కలుగుతుంది.

రోడ్డుమీద నున్న కుర్రాడు... నా జీవితాన్నే మార్చేశాడా అన్పించి దిగ్భ్రమ కలుగుతుంది. అంతలోనే రామాయణం రాసిన వాల్మీకి గుర్తొస్తాడు. పక్షి మరణం ఆయన్ని మహాకవిని చేయలేదూ? ఏదయినా సాధ్యమే.

అంతా మన ఆలోచనల్లోనే ఉంది.

నాకు షేక్స్పియర్ చెప్పిన మాట గుర్తొస్తుంది. ''ప్రపంచంలో ఇది చెడూ ఇది మంచి అని ఏదీ లేదు. కేవలం మనం చూసే దృక్పథంలోనే ఉంటుంది.''

✤



## వింత హాబీ

విభిన్న మనస్తత్వాలున్న వ్యక్తులకి విభిన్నమైన హాబీలుంటాయి. సెలీనాజైట్లీకి పాదరక్షల కలెక్షన్ హాబీ అన్న సంగతి అందరికీ తెలిసిందే. షూటింగ్‌ల నిమిత్తం విదేశాలకి వెళ్లేటప్పుడు ఆమె అక్కడ ఎక్కువగా కొనేది వాటినే. అయితే ఇక్కడో తమాషా ఉంది. ఆమె తనకి కొనుక్కున్నట్టుగానే తనకిష్టమైనవారికి కూడా చెప్పులు కొనుక్కొస్తుందిట. మొన్నామధ్య 'ఖేల్' షూటింగ్ కోసం కేప్‌టౌన్ వెళ్లినప్పుడు సునీల్‌శెట్టి కోసం ఆమె మంచి చెప్పుల జత ఒకటి కొనుక్కొచ్చిందిట. ఎందరినో కాదని సునీల్‌కే ఎందుకు కొనుక్కొచ్చిందని అంతా చెవులు కొరుక్కుంటున్నారు.